సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 14 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 19



# సెర్ఫ్ లో కేంద్రం నిధుల గోల్ మాల్..?

ఏపిఎం కు షోకాజ్ నోటీసులు జారీ..?

డబ్ల్యూడిసి నిధుల గ్రౌండింగ్ ఆలస్యం పై చర్యలేవి

1 కోటి 79 లక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు..?

ఆలస్యంగా వెలుగులోకి



5 లో



# మేడారం..... భక్త జనసంద్రం

## భక్తులతో కిటకిటలాడుతున్న వనదేవతల గద్దెల ప్రాంతాలు

వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



2 లో

ముందస్తు ప్రణాళికతో హ్యాపీగా పుణ్య దర్శనాలు చేసుకుంటున్న భక్తులు

ఇప్పటికే 5 లక్షలకు పైగా మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారుల అంచనా

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులను గద్దెల ప్రాంతాలపైకి దేవాదాయ శాఖ అధికారులు మిగతా 2లో..

# ఇసుక లారీలతో వాహనదారులు, ప్రజల ఇబ్బందులు



5 లో



# ఓసి త్రీ లో పేలిన డిటోనేటర్ తప్పిన ప్రమాదం

వరుస ప్రమాదాలతో కార్మికుల ఆందోళన

డంపర్ ప్రమాదం లో డ్రైవర్ కు గాయాలు

ఏరియా ఆస్పత్రికి తరలింపు

ప్రమాదాలను గోప్యంగా ఉంచుతున్న యాజమాన్యం

4 లో




# మేడారం...భక్త జనసంద్రం



మొదటి పేజీ తరువాయి..

అనుమతి ఇస్తుండడంతో భక్తుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదు. ఈ నెల 12 నుండి మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో జాతరలో సమస్యలు లేకుండా కొనసాగుతున్నాయి. మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంతంలో భక్తులు వడదెబ్బకు గురి కాకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక మ్యాట్లను ఏర్పాటు చేశారు. జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక నల్లాలు ఏర్పాటు చేయడంతో పుణ్యస్నాలను ఆచరిస్తున్నారు. మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడం జరిగింది. మేడారం గ్రామానికి నాలుగు దిక్కుల దాదాపు మూడు కిలోమీటర్ల వరకు నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతు న్నడంతో ఎలాంటి దుర్వాసన వెదజల్లడం లేదు. జిల్లా పోలీ సు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్న డంతోపాటు గద్దెల ప్రాంతాల లో తొక్కేసినలాట జరగకుం డా భక్తులకు సూచనలు చేస్తు న్నారు. ఈ నెల 12 న ప్రారంభమైన మినీ మేడారం జాతరలు ఈనెల 15 తో ముగియనున్నాయి. అదే విధంగా పలు ప్రాంతాలలో జరుగు చున్న మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల ని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతేక నిధుల కేటాంపు చేశారు. మేడారం గ్రామంలో దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో పలు రకాల పనులు చేపట్టగా, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాలలో లక్ష ల రూపా యలతో పనులను చేప ట్టారు. రాష్ట్ర ప్రభు త్వం మినీ మేడారం జాతర్లకు నిధులు కేటాయించడంతో జిల్లా కలెక్టర్ దివా కర టి.ఎస్. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నిధులతో చేపట్టాల్సిన పనులను పలు శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అంచనాలను తయారుచేసి పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయించారు.










# వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి మండలం లోని మేడారం లో మొదలైన ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం వన దేవతలను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేసినట్లు తెలిపారు. మేడారంలో నిరంతర నాణ్యమైన వైద్య సేవలు వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని తెలిపారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని, దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. వనదేవతలను దర్శించుకుని సురక్షితంగా ఎవరి ఇండ్లకు వారు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ అత్రం సుగుణ , కాంగ్రెస్ పార్టీ ములుగుబ్ జిల్లా













# కోట గుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకు పేరిణి

### నృత్య గురువు సందీప్

### సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో

### కోటగుళ్లలో పేరిణి నృత్యం చిత్రీకరణ

గణపురం ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: కోట గుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకే పేరిణి నృత్యం చిత్రీకరించడం జరుగుతుందని హైదరాబాద్ కు చెందిన పేరిణి నృత్య గురువు సందీప్ అన్నారు.కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో పేరిణి నృత్యాలను గురువారం చిత్రీకరించారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ





సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో గురువు పేరిణి సందీప్ ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు డైరెక్టర్ శ్రవణ్ విక్టరీ ఏపూరి పర్యవేక్షణలో 50 నిమిషాల నిడివితో పేరిణి నృత్యాలను చిత్రీకరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కోట గుళ్లను ఎంపిక చేసి నూతన అంశాలను ప్రాతిపధికగా పేరిణి ప్రాముఖ్యతను భావితరాలకు అందించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేరిణి నృత్యం గురువు సందీప్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాకతీయుల శిల్ప సంపదను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని సందీప్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు పేరిణి నృత్య బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జేఈఈ మేన్స్ లో విద్యార్థి ప్రతిభ



మంగపేట, ఫిబ్రవరి 13, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్– రిజ్వాన ల కొడుకు మహ్మద్ ఇర్ఫాన్ జేఈఈ మేన్స్ ఫలితాలలో 96 శాతం మార్కులు సాధించి తన ప్రతిభ కనబరిచారు. ఇర్ఫాన్ హైదరాబాద్ లోని నారాయణ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతూ ఇటీవల జరిగిన జేఈఈ మేన్స్ పరీక్షలు రాయగా బుధవారం వెలువడిన ఫలితాలలో తన ప్రతిభ కనబరిచి పలువురుకి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేయగా స్నేహితులు, బంధువులు తదితరులు సోషల్ మీడియా ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## చింతం సదానందంను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవలే మరణించగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, వరంగల్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావ్ వెంకట లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సదానందంను పరామర్శించారు.



## వైభవం సరోజినీ నాయుడు జన్మదిన వేడుకలు

పర్వతగిరి (ఫిబ్రవరి 13 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో ని జెడ్పిఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలలో భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆంగ్లభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు సరోజినీ నాయుడు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.. ప్రతి పౌరుడు ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్లభాష నేర్చుకోవడం తప్పనిసరి అని అన్నారు. ఇప్పుడే ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఉద్బోధించారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలు శాంతికిరణ్ మాట్లాడుతూ ఇంగ్లీష్ ఈస్ ద కీ ఆఫ్ వరల్ నాలెడ్జ్ అని ఇంగ్లీష్ కమ్యూనికేషన్ వల్ల ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయులు వి పరుశురాములు మరియు కే మౌనిక విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, సాంగ్స్, స్కిట్స్, టి ఎల్ ఎం , మొదలగు అంశాలపై ఆంగ్ల భాషలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలెం వాగు ఈఈకి వినతిపత్రం

### సాగు నీళ్ళు ఇవ్వాలని కోరిన

### ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

### కచ్చులపు చందర్ రావుది ప్రభుత్వ హత్య



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 13 సూర్యా మేజర్ న్యూస్ : బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సాగు నీళ్ళు సకాలంలో రావడం లేదని గురువారం నర్సింహా మూర్తి పాలెం వాగు ప్రాజెక్ట్ ఈ ఈ జగదీష్ కు వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనంలో వినతిపత్రం అందజేశారు. పాలెం వాగు ప్రాజెక్ట్ నీళ్ళు రాక మొక్కజొన్న పంట ఎండిపోయి అప్పుల భారం తట్టుకోలేక కచ్చులపు చందర్ రావు అనే ఆదివాసీ రైతు ఆత్మ హత్య చేసుకున్నాడని ఈ ఈ కి తెలిపారు. మూడేళ్లుగా సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ప్రధాన కాలువ కు ఉన్న తూములకు గేట్లు లేక నీరు మొత్తం వృధా అవుతోందని, తక్షణమే గేట్లు పెట్టాలన్నారు.ముప్పై ఎకరాల విస్తీర్ణం ఉన్న చిరుతపల్లి చెరువు కు ప్రధాన కాలువ నుండి తూము లేక పోవడం కారణంగా చెరువు లోకి నీళ్ళు రావడం లేదని తెలియజేసారు. చెరువు కు నీళ్ళు వచ్చే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరినారు. దిగువ భాగాన ఉన్న బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించాలని అన్నారు. కాలువ పైన ఎటువంటి పర్యవేక్షణ లేక పోవడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలువ కు అడ్డు కట్టల వేయడం తో కిందికి నీళ్ళు రాక పోవడం పైన అసహనం వ్యక్తం చేశారు. నీళ్ల కోసం ప్రతియేటా పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. మొక్క జొన్న పంట ఎండి పోయినందుకు చనిపోయిన చందర్ రావు ఆత్మ హత్య కు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఈ ఈ జగదీష్ ని డిమాండ్ చేశారు. చనిపోయిన చందర్ రావు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. పిల్ల కాలువల పూడిక తీయమని నర్సింహా మూర్తి కోరగా అది తమ బాధ్యత కాదని, ఎంపిడి ఓ చేత ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పూడిక తీపించుకోవాలని ఈ ఈ జగదీష్ సూచించారు. సత్వరమే బర్లగూడెం గ్రామపంచాయతి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందేలా చూస్తానని ఈ ఈ జగదీష్ హామీ ఇచ్చారు.రైతులు ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్: ఫిబ్రవరి 13 :మేజర్ న్యూస్ (సూర్య) ప్రతి మహిళ తన కుటుంబ ఆరోగ్యంతో పాటు తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,న్యాయ సేవా సంస్థ చైర్మన్ వి బి నిర్మల గీతాంబా అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, రుద్రమదేవి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న స్త్రీలకు ఉచిత వైద్య శిబిరాన్ని రంగసాయిపేట కమ్యూనిటీ హాల్ లో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు వివిధ రోగాల బారిన పడుతుంటారని, ప్రధానంగా స్త్రీలు కుటుంబ బాధ్యత, పిల్లల బాధ్యత లలో నిమగ్నమై వారి శరీర అనారోగ్య సమస్యలను త్వరగా గుర్తించక, సరియైన పౌష్టిక ఆహారము






తీసుకోక వ్యాధులకు గురవుతున్నారన్నారు. చాలామంది మహిళలు రక్తహీనత, మానసిక, సాంఘిక, ఆర్థిక సమస్యలతో పాటు వ్యక్తిగతంగా వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తారని, అందుకే స్త్రీలకు రక్తహీనత సమస్యలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు మొదలగునవి వ్యాప్తి చెందుతాయని కాబట్టి ప్రతి స్త్రీ కుటుంబ ఆరోగ్యంతో పాటు తన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకొన సామాజిక బాధ్యతతో జీవించాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య ఆరోగ్యశాఖ సేవలను జిల్లా వైద్యశాఖ అధికారులు విస్తృత పరచాలన్నారు. అనంతరం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాలు మండలాలు, పట్టణ ప్రాంతంలోని సమస్యాత్మక ప్రాంతాల ప్రజలను గుర్తించి , వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామన్నారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు , వివిధ శాఖ అధికారులు ఆరోగ్య శిబిరాలకు సహకరిస్తూ ప్రజలలో నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య విద్య బోధన చేయాలని, ప్రజలు కూడా వారి ఆరోగ్య సమస్యలకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా పరీక్షలు, చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో ఉచిత వైద్య శిబిరంలో 50 మంది పురుషులు, 61 మంది స్త్రీలు, 80 ల్యాబ్ పరీక్షలు నిర్వహించి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి యం.సాయికుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, రుద్రమదేవి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పొన్నం రాధిక, సి.బి.ఓ, ఈశ్వరయ్య ప్రోగ్రామ్ మేనేజర్, సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# డంప్ యార్డు నుండి పొగ దుమ్ము ధూళి వ్యాపించకుండా చర్యలు

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### మడికొండ డంప్ యార్డు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య: డంప్ యార్డు నుండి దుమ్ము ధూళి వ్యాపించకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. గురువారం బల్దియా అధికారులు స్థానికులతో కలిసి రాం పూర్ లో గల డంప్ యార్డ్ లో కమిషనర్ పర్యటించి డంప్ యార్డు లో దుమ్ము ధూళి పొగ రావడానికి గల కారణాలను స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డంపు యార్డులో అంతర్గత చర్యల వల్ల మంట ఏర్పడినట్లయితే డంపు నుండి ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా మండే చెత్తను అట్టి డంప్ నుండి వేరు చేయాలని తెలిపారు. ప్రతి నిత్యం మంటలను వెంటనే ఆర్పడానికి వీలుగా మూడు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నీటి కొరత రాకుండా అక్కడే నీటి సంపుల ఏర్పాటు ఉండే విధం గా చూడాలని ఆదేశించారు. ఇప్పటికే కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయడం తో పాటు 12 ఎకరాలలో బయో మైనింగ్ పూర్తయి నందున అక్కడి నుండి ఆర్ డి ఎఫ్ ఇతర వ్యర్థాలు త్వరితం గా తరలించి అట్టి భూమిని బల్దియా కు అందజేయాలని తెలిపారు. ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగే యూకలిప్టస్ వంటి మొక్కలను నాటి ఈ ప్రాంతం పచ్చదనం ఉట్టిపడేలా



సుందరీకరించాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. చెత్తను వేరు చేసి డంప్ యార్డు ప్రాంతంలో గల షెడ్ ల యందు కంపోస్టు ను తయారు చేసేలా చూడాలని డంపు యార్డ్ యందు గల కాలువను పరిశీలించిన కమిషనర్ దాని ఔట్ లెట్ ఎటువైపు ఉందో పరిశీలించి అక్కడి నుండి వచ్చే నీరు కాలుష్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ,హెచ్ ఓ రమేష్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ లు మహేందర్, సంతోష్ ,డి ఈ సారంగం, ఏఈ లు రామన్న ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







# ఓసి త్రీ లో పేలిన డిటోనేటర్ తప్పిన ప్రమాదం

### వరుస ప్రమాదాలతో కార్మికుల ఆందోళన

### డంపర్ ప్రమాదం లో డ్రైవర్ కు గాయాలు

### ఏరియా ఆస్పత్రికి తరలింపు

### ప్రమాదాలను గోప్యంగా ఉంచుతున్న యాజమాన్యం

గణపురం,ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: పరశురాంపల్లి సమీపంలోని సింగరేణి ఓసి త్రీ వరుస ప్రమాదాలకు వేదికవుతుంది. గడిచిన వారం రోజుల్లో వరుసగా ఐదు ప్రమాదాలు జరిగినట్లు సమాచారం. గతంలో బ్లాస్టింగ్ జరిగిన స్థలంలో డీటోనేటర్ పేలక పోవడంతో అధికారులు అలాగే వదిలి వెళ్ళిపోయారు. బ్లాస్టింగ్ స్థలంలో పర్యవేక్షణ లేకపోవడంతో గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో డిటోనేటర్ పేరడంతో ఒక్కసారిగా పని స్థలాల్లో ఉన్న కార్మికులు ఉలిక్కిపడ్డారు. మిషన్ ఆపరేటర్ మట్టిని తవ్వుతున్న క్రమంలో ఒక్కసారిగా పేలడంతో విధులు నిర్వహించే కార్మికులు ఆందోళనలకు గురయ్యారు. సమీపంలో పనిచేస్తున్న కార్మికులకు డంపర్లు అడ్డంగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో మిషన్ అద్దాలు పగిలి ఆపరేటర్ స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు సమాచారం. బుధవారం రాత్రి వాల్వో డంపర్ డివైడర్ ను ఢీకొని బోల్తాపడడంతో డ్రైవర్ చేయి విరగడంతో స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# సెర్ఫ్ లో కేంద్రం నిధుల గోల్ మాల్..?

మల్హార్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని నాచారం, అన్సాన్ పల్లి, పెద్దతూండ్ల, శాత్రాజ్ పల్లి, తదితర మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ గిరిజన మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మండలానికి మంజూరు చేసిన డబ్ల్యూడిసి నిధుల్లో ఎపిఎం, సెర్ఫ్ సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున నిధుల గోల్ మాల్ కు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2022-23వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను షెడ్యూల్ తెగలకు మరియు కుటుంబాలకు చెందిన వారిని సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చేందేందుకు అధనపు ఆదాయ వనరులను ఏర్పాటు కై యూనిట్ల మంజూరు విషయంలో మహీళ సంఘాల్లోని సభ్యుల ఎంపిక చేసేందుకు చేసిన కాలయాపన పై జిల్లా డిఆర్డీఓ అధికారులు పదిహేను రోజుల్లోనే రెండు సార్లు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆలస్యంగా తెలిసింది. మల్హార్ మండల ఏపిఎం కమల, ఎమ్మెస్ఓ సెర్ఫ్ సిబ్బందితో కలిసి నిధులను పక్కదారి పట్టించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ అందించే నిధుల గ్రౌండింగ్ పై జరిగిన జాప్యం పై మండల ఏపిఎం కు జిల్లా డిఆర్డిఓ గతంలో ఒకసారి షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ వివరణ సైతం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అయితే గత రెండు రోజుల క్రితం మరో సారి జిల్లా డిఆర్డీఓ నుండి రెండో షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు సమాచారం. కేంద్ర డబ్ల్యూడిసి నిధులు మండలానికి 1 కోటి 79 లక్షల గత 2022 - 23 సంవత్సరంలో నిధులు మంజూరు చేయగా విధుల్లో అలసత్వం వహించి కుంటి సాకులు చెబుతూ నిధులను పక్కదారి పట్టించి అట్టి నిధులను తమ సొంతానికి




వాడుకున్నట్లు సైతం విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ నిధులను సెర్ఫ్ సిబ్బందితో కలిసి ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారం నడిపి అక్రమాలకు పాల్పడినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొదటి షోకాజ్ నోటీసుకు సంజాయిషీ ఇవ్వని సెర్ఫ్ అధికారిణి రెండవ షోకాజ్ నోటీసుకైనా సంజాయిషీ ఇస్తుందా? ఒకవేళ ఆ అధికారిణి ఇచ్చే సంజాయిషీ కి ఉన్నతాధికారులు సంతృప్తి చెందుతారా లేదా వేచి చూడాల్సిందే. ఏదేమైనా నిధుల గ్రౌండింగ్ ఆలస్యం వెనుక ఉన్న అసలు గుట్టు రట్టెయేలా పారదర్శకంగా విచారణ జరపి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## ఇసుక లారీలతో వాహనదారులు, ప్రజల ఇబ్బందులు



కాళేశ్వరం ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో ఇసుక లారీలతో ఇబ్బంది పడుతూ ఉన్నామని వాహనదారులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గల ఇప్పల బోర్ ఆనుకొని ఉన్న ఇసుక క్వారీకి ఎక్కువ లారీలు రావడంతో వాటిని రోడ్డు మీదనే నిలుపుతున్నారని మండిపడుతున్నారు. దాదాపు 1కిలోమీటర్ వరకు లారీలు రోడ్డు మీదనే ఉండడంతో దేవస్థానం కు వచ్చే భక్తుల వాహనదారులు, ట్రాఫిక్ జామ్ అవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని చెబుతున్నారు. అధికారులు స్పందించి లారీలను రోడ్డుపై నిలుపకుండా చూడాలని కోరారు.

### కాజీపేట పోలీస్ స్టేషన్‌ను

## ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

కాజీపేట ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది ఇన్స్ స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.



### కుల గణన సర్వే లో పాల్గొనని వారు అవకాశాన్ని

## సద్వినియోగం చేసుకోండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**16 నుండి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వివరాలు అందజేయాలి**



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య: కుల గణన సర్వే లో పాల్గొనని వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వివరాలు అందజేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. బల్దియా పరిధి లోని ఖాజీపేట సర్కిల్ కార్యాలయం లో గురువారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశం మేరకు గతం లో కుల గణన సర్వే ను నిర్వహించడం జరిగిందని ఇందులో పాల్గొనకుండా వివరాలు సమర్పించని నగర వాసులు ఈనెల 16 నుండి నిర్వహించే గణన లో భాగం గా ప్రజా పాలన సేవ కేంద్రాలలో వారి వివరాలను సమర్పించాలని ఇందుకోసం ప్రజల సౌకర్యార్థం కావాల్సిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించిన డేటా నమోదు శుక్రవారం (నేటి) లోగా పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్1 జాబితాలో ఎంపికై అనర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు నిర్ధారణ జరపాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

### పిఓలు,ఏపీఓలు నిష్పక్షపాతంగా

## ఎన్నికల విధులను నిర్వర్తించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



హనుమకొండ ప్రతినిధి , ఫిబ్రవరి13, మేజర్ న్యూ సూర్య: ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో నిష్పక్షపాతంగా పీవోలు ఏపీవోలు విధులు నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విధుల నిర్వహణ పై ప్రిసైడింగ్ అధికారులు( పి ఓ ), సహాయ ప్రిసైడింగ్ అధికారుల( ఏపీవో ) మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ భీమదేవరపల్లి, కమలాపూర్, ఎల్కతుర్తి మండలాలు జిల్లావ్యాప్తంగా జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణలో పిఓలు, ఏపీఓల పాత్ర కీలకమని అన్నారు. పోలింగ్ నిర్వహణ లో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, పిఓలు ఏపీవోలు పాల్గొన్నారు.



### అక్రమంగా ఇసుక తరలిస్తే

## చర్యలు తీసుకోండి

**వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**

జాఫర్ గడ్ , ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య: ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జఫర్ గడ్ మండలం ఉప్పుగల్లు గ్రామ శివారులోని ఇసుక వాగును పరిశీలించారు. ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.





## ఘనంగా షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మల్హార్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి షిర్డీ సాయిబాబా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహాల మధ్య బాబా పల్లకిని భక్తులు భుజాన వేసుకుని పల్లకీ సేవను ఘనంగా చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. షిర్డీ సాయిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని ఈ ప్రాంత భక్తుల ప్రగాఢ నమ్మకం. దీంతో గురువారం ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణం సాయి నామస్మరణతో మార్మోగింది.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రేవూరి పూజలు



గీసుగొండ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి హవేలీ లోని శ్రీ వేణుగోపాల స్వామి సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి సహకరిస్తానని,పరకాల నియోజకవర్గం ప్రజల పైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు పురుషోత్తమాచారి,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన చల్లా



గీసుగొండ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ నగరంలో నాని గార్డెన్స్ లో జరుగిన పరకాల నియోజకవర్గం జి.డబ్ల్యు.ఎం.సి 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన కీ.శే.పాలకుర్తి వేణు గోపాల్ గౌడ్ - మాధవి దంపతుల కుమారుడు అరవింద్ గౌడ్ - తేజస్వినిల వివాహ వేడుకలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్,నాయకులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



### మాజీ ఎంపిటిసి రెవెల్లి మమత నాగరాజు

కాళేశ్వరం ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): యువత క్రీడలో రాణించాలని కాళేశ్వరం మాజీ ఎంపిటిసి రెవెల్లి మమత నాగరాజు అన్నారు. కాళేశ్వరంలో క్రీ. శే.బందల రాజేశ్వరి జ్ఞాపకార్థం జరుగుతున్న క్రికెట్ పోటీలను మాజీ ఎంపిటిసి మమత నాగరాజు ప్రారంభం చేశారు. అనంతరం క్రికెట్ టీమ్ లు అన్నారం, కాళేశ్వరం టీమ్ సభ్యులతో పరిచయం చేసుకొని మాట్లాడుతూ యువతలో క్రీడలు రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. రాబోయే రాజకీయాల్లో కూడా యువత ముందుండి నడిపించాలని కోరారు. యువత లేనిదే దేశం లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మెంగాని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, నాయకులు సత్యనారాయణ మధుసూదన్, మాజీ ఆలయ ధర్మకర్త అడప సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పర్వతగిరి బిఆర్ఎస్ నాయకులు

పర్వతగిరి (ఫిబ్రవరి 13) సూర్యా న్యూస్ :పర్వతగిరికి చెందిన అనపర్తి హైమవతి- ఏకాంతం గార్ల కుమారుడు ప్రమోద్- కావ్య ల వివాహం గ్రామం కొనాయిమాకుల మండలం గీసుగొండ మరియు జనగాం వెంకటేశ్వర్లు- అనిత కుమారుడు పవన్ కుమార్ భవానిల వివాహం గ్రామం చాపలబండ మండలం దుగ్గొండి నందు పెండ్లి వేడుకలు నిర్వహించారు. పర్వతగిరి మండల నాయకులు వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ . వీరితో పాటు మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, సముద్రాల సాంబయ్య, చింతపట్ల చిన్న సోమేశ్వర్ రావు, జంగ వీరమల్లు, దొనికేన రాజు, పోకల మధు, బొట్టు సదానందం, గొలుసుల రాజు, పోకల శంకర్, తోపుచర్ల లక్ష్మణ్ రావు, చింత



కుంట్ల కిష్టయ్య, చిరుకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటను కొనుగోలు చేయాలి



### క్వింటా మిర్చికి 25000 ఇవ్వాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కిష్టారెడ్డి

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 13 సూర్యా మేజర్ న్యూస్ : మిర్చి పంటకు క్వింటాకు 25వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాపేడ్, మార్క్ ఫైడ్ సంస్థల ద్వారా మిర్చి పంటను కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కిష్టారెడ్డి డిమాండ్ చేశారు గురువారం నాడు ఉమ్మడి ఆలుబాక గ్రామపంచాయతీ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు మిర్చి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మిర్చి పంటకు తామర పురుగు తెగుళ్లు పంటకు తీవ్ర నష్టం చేస్తుంటే మరోవైపు పంటకు సరైన గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ నెలలో మిర్చి ధర 12 వేల రూపాయలు మాత్రమే పలుకుతుందని ఒక్కొక్క ఎకరానికి రైతులకు ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రూపాయలు పెట్టుబడులు అవుతున్నాయని పెట్టుబడులకు అనుకూలంగా ధర పలక పోవడంతో రైతాంగంలొ దిక్కు తోచని పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పూర్తిస్థాయిలో రైతులకు భరోసా కింద రుణమాఫీలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వ డిమాండ్ చేశారు పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ జిల్లాలో తునికాకు టెండర్లు వెంటనే పిలవాలని లేనియెడల ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు ఒకవైపు తునికాకు ప్రూనింగ్ దాటి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు టెండర్లు పిలవకుండా లక్షలాదిమంది పేదలకు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు ఫారెస్ట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల నాయకులు ఇరుప శీను రౌతు నరసింహారావు సోలం రంగయ్య గంగినబోయిన కృష్ణ కొరసా వీర వేణి పి.కృష్ణ పి. రాంబాబు మడకం చంద్రరావు కురుసం మల్లయ్య తోటపల్లి రాము తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూరుఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని రామ ఉపేంద్రం గార్డెన్లో పాలకుర్తి మండల కేంద్రంలోని మాంగళ్య ఫంక్షన్ హాల్ లో జరిగినా పలు వివాహ వేడుకలకు పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహం మన హిందూ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, ఇది రెండు కుటుంబాలను ఒక్కటిగా కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ, సమన్వయం వంటి విలువలను పాటించి, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మూడు ముళ్ళు వెయ్యి అడుగులు, నూరేండ్ల జీవితాన్ని సమాజంలో వివాహ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, కుటుంబ బంధాలను మరింత బలపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల నాలుగో కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహణ

పర్వతగిరి (ఫిబ్రవరి 13 )సూర్యా న్యూస్: మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో పర్వతగిరి, సంగెం మండలంలోని తెలుగు భాషోపాధ్యాయుల నాల్గవ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధించవచ్చునని తద్వారా విద్యార్థులు ఆసక్తిగా పాఠాలను విని సులభంగా అర్థం చేసుకోవడానికి వీలవుతుందని కావున ప్రతి ఉపాధ్యాయుడు ఈ తరహా బోధనకు అలవాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా డాక్టర్ ఎం భాస్కర్, రాజేందర్ వ్యవహరించారు 30 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు.

## పట్టపగలే ఇంట్లోకి దూరి అందినంత దోచుకెళ్లిన దొంగ

### మడికొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

కాజీపేట ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెస్ట్ సిటీ లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఓరం భూమయ్య, భార్య డాక్టర్ తిరుమల దేవి తో కలిసి నివాసముంటున్నాడు. వీరి బంధువు (మామ) అస్వస్థకు గురవడం వలన హైదరాబాద్ ని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించేందుకు ఉదయం 07:00 గంటలకి వెళ్లారు. కాగా, సాయంత్రం 7:30 గంటలకు డాక్టర్ భూమయ్య ఇంటి పక్కన ఇంట్లో నివాసం ఉంటున్న ప్రమీల అనేవారు ఫోన్ చేసి మీ ఇంటి సింహ ద్వారము తెరిచి ఉంది అని సమాచారం ఇచ్చారు. వెంటనే వీరు 100 ఎమర్జెన్సీ నెంబర్ కి ఫోన్ చేసి చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. హాస్పిటల్లో తన బంధువులను చూపించి అడ్మిట్ చేయించి కావలసిన మెడిసిన్ వారికి అందించి కాజీపేటకు తిరుగు ప్రయాణమయ్యారు. వీరు హైదరాబాదు నుండి కాజీపేట వచ్చే వరకు రాత్రి సుమారుగా 11 గంటలు అయినది. ఇరుగుపొరుగు వారి సహాయంతో ఇంట్లోకి వెళ్లి అన్ని పరిశీలంగా వెతికి సీసీ కెమెరా ఫుటేజ్ లు తీసుకుని మరుసటి రోజు ఉదయం మడికొండ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీసీ కెమెరాల ఆధారంగా మధ్యాహ్నం 01:30 నిమిషాలకు గుర్తు తెలియని వ్యక్తి మా ఇంటి ప్రహరీ గోడ దూకి లోపలికి వెళ్లడం... తిరిగి మధ్యాహ్నం 01:41 నిమిషానికి ప్రహరీ గోడ దూకి బయటికి రావటం సీసీ కెమెరాలు చూసామని. మా ఇంట్లో బట్టలు సామాన్లను చిందర వందరగా పడి ఉన్నాయని, డ్రెస్సింగ్ టేబుల్ డ్రా లో ఉన్న నాలుగు బంగారు గొలుసులు, ఒక తులం విలువ చేసే నల్లపూసల దండ, తులం బంగారం విలువచేసే బాల్స్ చైన్, డైమండ్ లాకెట్ తో కూడిన మరో నల్లపూసల దండ సుమారు ఒక తులం ఉంటుందని. మొత్తంగా వీటి విలువ రెండు లక్షల పదివేలు ఉంటుందని మడికొండ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కంప్లైంట్ స్వీకరించిన పోలీస్ అధికారి వెంటనే కేసు దర్యాప్తు చేస్తానని చెప్పారు.

# ప్రజా ప్రతినిధులు లేక కుంటుపడుతున్న అభివృద్ధి

### బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు జానకి రావు

మంగపేట, ఫిబ్రవరి 13, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలో ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకి రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ అత్యవసర సమావేశంకి జానకి రావు హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో ఇదే ఆదునుగా భావించిన కొందరు అధికారులు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కమలాపురంతో పాటు తదితర గ్రామాల్లో కొందరు అధికారులు గ్రామ సభలు నిర్వహించకుండా తీర్మాణాలు లేకుండానే పనులు చేస్తున్నారని అన్నారు. 14 సంవత్సరాలుగా మండలంలో ఎన్నికలు లేక మండలం అభివృధికి దూరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పొడెం రవీందర్, జిల్లా సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్ , మండల కార్యదర్శి నిడదవోలు శ్రీను మరియు నాయకులు మల్లారెడ్డి, అజ్జుబాయ్, మూతి రవి, మిణుగు తిరుపతి, సునీల్, శివకుమార్, వీర్ల మదు, అరెల్లి మదు తదితరులు పాల్గొన్నారు.



# బొంపెల్లి నర్సింగరావు కు నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి ( ఫిబ్రవరి 13 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామ వాస్తవ్యులు బొంపల్లి నర్సింగరావు గురువారం గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించారు ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మనోధైర్యాన్ని కూడా కల్పించారు .ఈ కార్యక్రమంలో తక్కల్లపల్లి నారాయణరావు బొంపల్లి దేవేందర్రావు పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ ఏనుగల్లు మాజీ ఉప సర్పంచ్ సతీష్ రావు గ్రామ ముఖ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గీసుకొండ (సంగెం) ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) సంఘం మండల కేంద్రంలో ఈనెల 15న జరిగే శ్రీ సంత సేవలల్ 286 జయంతిని పురస్కరించుకొని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవ కరపత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుగులోతు వీరమ్మ, డా.రమేష్ నాయక్ గుగులోతు, గుగులోతు లక్ష్మణ్ నాయక్, దేవేందర్ నాయక్,భూక్యా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఎంపీడీవో శంకర్



పర్వతగిరి (ఫిబ్రవరి 13) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని అన్ని పార్టీల ప్రతినిధులతో పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేసినారు .ఈ సందర్భంగా ఎంపిటిసిల ఓటర్ లిస్ట్ మరియు పోలింగ్ స్టేషన్ల వివరాలు అందరి ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. రాబోయే ఎలక్షన్స్ను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు అన్ని సిద్ధం అయినాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున బొట్ల కనకరాజు టిఆర్ఎస్ తరపున ఎర్రబెల్లి రాజేశ్వరరావు బిజెపి తరపున వినోద్ సిపిఎం తరపున యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# ఏర్పాట్లు సిద్ధం చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 13 మేజర్ న్యూ సూర్య: జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు రెండు బాక్సును సిద్ధం చేయాలని, ప్రతి రూట్ కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతో పాటు ర్యాలీలను, సభలను వీడియో చిత్రీకరణ చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల



ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు.సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ, రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల జాబితా అందజేత

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల జాబితా పై ఏవైన అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 631 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3,72,646 మంది ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు 181722 ఉన్నారని, మహిళా ఓటర్లు 190872 మంది, ఇతరులు 2 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇ.వి శ్రీనివాస్ రావు, నేహాల్, బిఆర్ఎస్ నుండి ప్రవీణ్ కుమార్, బిజెపి నుండి నిశాంత్, వైసిపి నుండి రజినికాంత్, టిడిపి నుండి లక్ష్మణ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# వైద్యులు అందుబాటులో ఉండాలి

### రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య: వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సదరం క్యాంప్ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు.డాక్టర్లతోనూ, రోగులతో మాట్లాడారు. రోగులను క్రమ పద్ధతిలో వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోబెట్టి పిలవాలని సదరం నిర్వాహకులకు సూచించారు. చర్మ వ్యాధి సోకిన పాప





శంకరపల్లి రన్విత ను కలెక్టర్ పలకరించారు. మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ అనురాధ తో కలిసి వివిధ రకాల సర్జరీ లు చేయించుకున్న స్త్రీ, పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు, టిఫిన్, భోజనం ఇస్తున్నారా, అని అడుగుతూ కె షీట్ ను పరిశీలించారు. పెంబర్తి కి చెందిన సిహెచ్.



వెంకటమ్మ, వెల్దండ కు చెందిన నాగమ్మ లు స్పందిస్తూ డాక్టర్ లు అందుబాటులోనే ఉంటున్నారని, సకాలంలో వైద్యం అందిస్తున్నారని, భోజనం బాగుందని, ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కంటి వైద్య విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. సిటీ స్కాన్ ను, లిఫ్ట్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డాక్టర్ లు కేశవనాథ్, అశోక్, కంటి వైద్య డాక్టర్ . సృజన్ కుమార్, సిబ్బంది, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్



మంగపేట, ఫిబ్రవరి 13, సూర్య( మేజర్ న్యూస్):ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ .పి ఐపిఎస్. ఆదేశించారు. ములుగు జిల్లాలోని మంగపేట పరిధిలో గల రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్య స్దానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ ఏ. శ్రీనివాస్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కుమ్మరి సంఘం ఆర్థిక సాయం



వెంకటాపూర్(రామప్ప) ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పాపయ్య పల్లి గ్రామానికి చెందిన ఇజ్జగిరి దేవేందర్ (33) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా , బుధవారం ములుగు జిల్లా కుమ్మరి సంఘం ఆద్వర్యంలో దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతుడి కుటుంబానికి రూ.6500 నగదును అందించారు.దేవేందర్ కుటుంబానికి ములుగు జిల్లా కుమ్మరి సంఘం అండగా ఉంటుందని తెలిపారు.మృతుడికి భార్య ,కుమారుడు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చేల్పూరి రాజ్కుమార్, ఉపాధ్యక్షులు కొత్తపెల్లి విజేందర్,పైడిపాల కుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఓదెల శరత్,జిల్లా కోశాధికారి కొత్తపల్లి బాబురావు,ఓదెల భాస్కర్,నాంపల్లి దేవేందర్,సముద్రాల మహేందర్, వేములపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలే....నా ప్రాణం...



### కష్టపడ్డ ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కొరకు కలిసికట్టుగా పని చేయాలి

### మొగుళ్లపల్లిలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్

మొగుళ్లపల్లి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య ): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం గురువారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు వేడుకల మందిరంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, సంపెల్లి నరసింగరావు, పోల్ నేని లింగారావు, మండ రవీందర్ గౌడ్, నడిగోడి రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత వృత్తి శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలు



### సేవా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్

గణపురంరూరల్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: ఉచిత వృత్తి శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చునిసేవా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ అన్నారు.మండలంలోని ధర్మారావు పేటలో సింగరేణి ఓపెన్ కాస్ట్ 3 ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు గురువారం సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమాలు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను అందుతాయని తెలిపారు.టైలరింగ్ కోర్సో సాధించిన నైపుణ్యాన్ని వృధా చేయకుండా, నిరంతరం అభ్యాసం చేసి ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించాలని సూచించారు. సింగరేణి సేవా సమితి మహిళల సాధికారతకు ఉపాధి పరిమాణ కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్,సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, టైలరింగ్ టీచర్ సుజాత, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినులు పాల్గొన్నారు.



# క్రమం తప్పకుండ విజలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్: క్రమం తప్పకుండ విజలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, డిఆర్డీఓ, మహిళా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కెజిబివి పాఠశాలల సంక్షేమ శాఖల అధికారులు, పౌర సరఫరాల సంస్థ డిఎం, చౌక ధరల దుకాణాల అధ్యక్షుడు తదితరులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని





వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విద్యార్థులకు పరి శుభ్రమైననాణ్యమైన భోజనం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఇలాంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అందుకు భాద్యత సంబంధిత శాఖల అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. కాటారం, భూపాలపల్లి డివిజన్ల లో విజిలెన్స్ టీమ్ లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విజిలెన్స్ టీమ్ లు ప్రతి రెండు నెలలకు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువులు సరఫరాను పర్యవేక్షణ చేసేందుకు టాస్క్ ఫోర్స్ టీమ్ లు ఏర్పాటు చేయాలని, అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యంలో నాణ్యతను పరిశీలించాలని, నాణ్యతలేని బియ్యాన్ని తిరస్కరించాలని ఆయన సూచించారు. సామాన్లు భద్రపరుచే స్టోర్ రూము, వంట శాలలు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ రాములు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్టి గురుకుల పర్యవేక్షణ అధికారి జీవరత్నం, డీలర్ల సంఘం ప్రెసిడెంట్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థికి జయశంకర్ ఫౌండేషన్ చేయూత



భూపాలపల్లి రూరల్ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: ఎంబిబిఎస్ సీటు సాధించి పై చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచిందిజయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబిబిఎస్ లో సీటు సాధించి ఖమ్మం జిల్లాలోని మమతా మెడికల్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతుంది. వారి తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లి వారికి ఉన్న కొద్దిపాటి భూమిని కూతురు చదువు నిమిత్తం అమ్ముకొని గత మూడు సంవత్సరాగా అప్పు తెచ్చి ఇంతవరకు జోష్నని ఎంబిబిఎస్ చదివించుకుంటూ వచ్చారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇకపై చదివించే పరిస్థితి లేకపోవడంతో ఆ విద్యార్థిని డాక్టర్ కావాలనే కల మధ్యలోనే ఆగిపోతుందని దాతల సహకారం కోరడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ చైర్మన్ అయిలి మారుతి ఆ విద్యార్థికి నేనున్నానని భరోసా కల్పించి రూ.5 వేలు అందజేసి ఆమె చదువుకోడానికి పుస్తకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# ములుగు జిల్లాలో 54స్కూళ్లను దత్తత తీసుకున్న దిశ ఫౌండేషన్




## ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

ములుగు రూరల్, ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య) : విద్యాభివృద్ధిలో భాగంగా ములుగు జిల్లాలో దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలానికి ఆరు పాఠశాలల చొప్పున మొత్తం 54 ప్రైమరీ స్కూళ్లను దత్తత తీసుకున్నట్లు ఫౌండేషన్ జనరల్ మేనేజర్ సి.మురళీధర్ తెలిపారు. అందులో భాగంగా గురువారం దత్తత తీసుకున్న పాఠశాలల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు మురళీధర్‌తోపాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.వేణుబాబు, పర్సనల్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, ఈసీఐఎల్ టీం సభ్యులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం ములుగు మండలం బండారుపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శించిన నాటకాలను వీక్షించి అభినందించారు. జిల్లాలో దత్తత తీసుకున్న పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాభివృద్ధిలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రణాళికా బద్ధంగా పనులు పూర్తి చేస్తున్నామన్నారు.



విద్యాప్రమాణాల మెరుగుదల కోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క



**భక్తులకు ఇబ్బందులు లేకుండా**

**రాష్ట్ర ప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేపట్టింది**

**వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం**

**రాష్ట్ర ప్రజలకు,ప్రజా ప్రభుత్వానికి వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలి**

**మంత్రి సీతక్క**

మేడారం/ ములుగు రూరల్ , ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాలోని మేడారం మినీ జాతరను పురస్కరించుకొని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క గురువారం మేడారంలోని వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీ సమ్మక్క - సారలమ్మల దీవెనలు, ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాడ్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేడారం మినీ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిందని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించిందన్నారు. తాగునీరు, రద్దీ పెరుగితే తొక్కిసలాటలు జరుగకుండా క్యూ లైన్ల ఏర్పాటుతో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని, ఎప్పటికప్పుడు అధికారులు జాతర పై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని తెలిపారు. ఈ మినీ జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారని మంత్రి తెలిపారు. ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రి గారి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.













# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

### స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన మార్త రమేష్

గీసుగొండ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)మండలములోని ఎలుకుర్తి గ్రామములోని శ్రీ వేణుగోపాల స్వామి సహిత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీ నరసింహ స్వామి,భూదేవి, నీలాదేవిల కళ్యాణ మహోత్సవం గురువారం అర్చకులు పురుషోత్తమ చార్యులు,రాజు,సతీష్ ల ఆద్వర్యంలో లు స్వామివారి వివాహ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నిమ్స్ హాస్పిటల్ లైజనౌగ్ అధికారి మార్త రమేష్ ఇంటి నుండి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు తీసుకెళ్ళారు.కళ్యాణ మహోత్సవం లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

### దుర్గమ్మ ఆశీస్సులు తీసుకున్న తాటికొండ రాజయ్య

జఫర్ గడ్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి జి డలంలోని గ్రామంలో ఘనంగా బొడ్రాయి, దుర్గమ్మ పండుగలను కార్యక్రమం జరిగింది. గ్రామస్తులంతా ఐక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరై దుర్గామాత ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సంప్రదాయాలకు పునర్ వైభవం తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. తమ్మడపల్లి జి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని రాబోయే ఉప ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి యూత్ అధ్యక్షులు మారపల్లి కరుణాకర్ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కడారి శంకర్, మా అక్కడి కమిటీ మాజీ డైరెక్టర్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ అండ



మంగపేట, ఫిబ్రవరి 13, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంకి చెందిన గాందేర్ల సమ్మక్క గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్, బీ ఆర్ ఎస్ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 25 కేజీల బియ్యం, 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అనంతుల రవి మాతృమూర్తి అనంతుల వనమాల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వబులోజు నరసింహ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దశదిన కర్మల నిమిత్తం 25 కేజీల బియ్యం 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిష నవీన్, మునిగెల మహేష్, మండల సంతోష్, బీ ఆర్ ఎస్ నాయకులు యగ్గడి అర్జున్, ఇంచార్జ్ పూజారి సతీష్, పూసల నరసింహరావు, జాడి రాంబాబు, జీముడ నాగేష్, దుర్గం నరసింహ రావు, దీగొండ బాబు, దుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా



### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 13(మేజర్ న్యూస్ సూర్య):పురాతన శివాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని శివాలయాన్ని ఆలయ కమిటీ ఛైర్మెన్ బందేల బాలరాజు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ఆ ఈశ్వరుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా తన ఫౌండేషన్ తరుపున ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివ పార్వతుల కళ్యాణం జరిపించి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, చందు రాము, ఎండీ అక్బర్, చందు సతీష్, ఎండీ యూసఫ్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఎర్రబెల్లి ఆశీర్వాదం



రాయపర్తి, ఫిబ్రవరి 13(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కసరబోయిన కుమార్ కుమారుడు నాగరాజు - సౌజన్య వివాహ వేడుకలో గురువారం మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రంగు కుమార్ గౌడ్,పూస మధు, బందెల బాలరాజు, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, గారె నర్సయ్య, చిన్నాల రాజబాబు, ఐత కుమార్, ఎండి అక్బర్, చందు రాము, చందు సతీష్, ఉబ్బని కిషోర్, గారె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిలన్నీ వసూలు చేయాలి



### అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### ఆదాయ అభివృద్ధికే రుణాలు ఇవ్వాలి: డిఆర్డిఓ కౌసల్యాదేవి

వర్ధన్నపేట.ఫిబ్రవరి13(మేజర్ న్యూస్ సూర్య); స్త్రీ నిధి అప్పు బకాయిలన్నీ సకాలంలో వసూలు చేయాలని అలాకాకుండా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని డిఆర్డిఓ కౌసల్యాదేవి వివో ఏ లను హెచ్చరించారు. గురువారం వరంగల్ జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో స్త్రీ నిధి బకాయి వివో ల వివో ఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డిఆర్డిఓ కౌసల్యా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కొరకు స్త్రీ నిధి ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించాలని లేనిచో సంబంధిత సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. వివో ఏలు నెలసరి సమావేశాలకు విధిగా హాజరై, క్రమం తప్పని పొదుపులో అప్పులు వసూలు చేసి సమావేశంలోనే అప్పు చెల్లింపులతోపాటు పుస్తకం నిర్వహణ జరిగేలా చూడాలని ఆదేశించారు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లోకోస్ డేటా ఎంట్రీ లక్పతి దిది ఆప్ లో ఆజీవిక రిజిస్టర్ నమోదును రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి డీపీఎంలు మునగాల దయాకర్ అనిత స్త్రీ నిధి ఆర్ఎం సైదిరెడ్డి మేనేజర్లు కపిల్ వివో ఏలు ఆకుల స్రవంతి రమ్య సుజాత ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం




కేసముద్రం,ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ (సూర్య): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి,నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ నాయుడు జయంతి పురస్కరించుకొని గురువారం కల్వల జడ్పీ హైస్కూల్ నందు ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయులు బేతి సత్యనారాయణ,బాల శౌ రెడ్డి విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ...సరోజిని నాయుడు జీవిత విశేషాలు, ఆంగ్ల భాషాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి. సదానందం,ఎం. యాకాంబరం, ఆర్. బిక్షపతి,వి.రాజేంద్ర చారి, ఎం. శ్రీనివాస్, ఎండీ.జుబేర్ అలీ,రాము, కె.పార్వతి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, నాగరాజు, లింగయ్య,రాధ తదితరు లు పాల్గొన్నారు.

## చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే రామచంద్రునాయక్



డోర్నకల్ ఫిబ్రవరి11: మేజర్ న్యూస్ (సూర్య)కన్నతల్లి విషం ఇచ్చిన ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా చిన్నారులను హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ఆసుపత్రిలో డాక్టర్లతో మాట్లాడి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఆరాతీశారు.ఎల్లవేళాల అన్ని విధాలుగా అండగా ఉంటామని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు.

## వైభవంగా లింగమంతుల స్వామి జాతర



ఇనుగుర్తి, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో జరుగుతున్న లింగమంతుల స్వామి జాతరకి గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ దంపతులు హాజరయ్యారు.అనంతరం వారు లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి



### కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13(మేజర్ న్యూస్ సూర్య):నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, మెదక్ నియోజకవర్గ బిజెపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి కి మద్దతుగా హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ మండల ఇన్చార్జ్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, గండు సారయ్య, అంబీర్ కవిత, దొంగల వేణు, బొజ్జపూరి పృథ్వీరాజ్, మేకల రాజు, పెద్ది శివ, గుగులోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టెస్సా నూతన కార్యవర్గం ఎన్నిక







మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగాల కార్యవర్గం అధ్వర్యంలో టెస్సా మహబూబాబాద్ ఎన్నికలు జరిగాయి.అర్ధ గణంక శాఖ నూతన జిల్లా అద్యక్షులుగా సుమలత, కార్యదర్శిగా.శేఖర్, కోశాధికారిగా, భాగ్యశ్రీ, కార్యవర్గ సభ్యులు.వేణు.జగన్ ఎన్నికయ్యారు.ఎన్నికలలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు శ్రీనివాస్ హాజరైనారు.ఈ సందర్భంలో టీఎన్జీవో జిల్లా అద్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ అర్ధ గణంక శాఖ ఉద్యోగుల సమస్యలన్ని రాష్ట్ర అద్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ల ధృష్టికి తీసుకెళ్లి పరిష్కరించెందుకు టీఎన్జీవో యూనియన్ ఉద్యోగుల సంఘం ఎపుడు అండగా ఉంటుందని పెర్కొన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా టీఎన్జీవో అద్యక్షులు శ్రీనివాస్, కోశాధికారిగా రోహిత్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి పి సుబ్బారావు మరియు గణాంక అధికారి ఎస్ విజయలక్ష్మి డివైఎస్ఓ కృష్ణరావు మరియు డివైఎస్ఓ లూ మరియు ఎంపీఎస్ఓ లూ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ గేట్ వాల్ లీకేజ్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ, ధర్మారం ప్రధాన రహదారిలో గురువారం మిషన్ భగీరథ గేట్ వాల్ లీకైంది. గేట్ వాల్ లీకేజీ తో నీళ్లు వృథాగా ప్రవహించాయి. అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్లే తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపించారు. వచ్చేది అసలే ఎండాకాలం నీళ్ల వృథాను అరికట్టి గ్రామీణ ప్రజలకు త్రాగునీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# కన్నపిల్లలకు విషమిచ్చిన కసాయి తల్లి కేసులో పోలీస్ అధికారి పాత్ర పై అనుమానం?

**అమ్మాయి పరిస్థితి విషమం...**

**కొడుకు పరిస్థితి కాస్త మెరుగు...**

**పోలీస్ అధికారి పాత్రపైన పోలీస్ బాస్ రహస్య విచారణ**

**నిందితురాలు భర్త మరణంపై అనుమానాలే**

**పోలీస్ అధికారి, నిందితురాలు గత పరిచయాలు...**

**ప్రస్తుత కాల్ లిస్టుపై ఆరా**

**పసి పిల్లలు కోలుకోవాలని ప్రజల కోరిక**

డోర్నకల్ ఫిబ్రవరి11:మేజర్ న్యూస్ (సూర్య)అక్రమసంబంధం కోసం కన్న తల్లి తన పిల్లలకు విషం ఇచ్చిన ఘటనలో అనేక అనుమానాలకు తావు ఇస్తుంది.ఆమెతో అక్రమ సంబంధం ఏర్పరచుకొని తన పిల్లలకు తానే స్వయంగా విషం ఇచ్చేందుకు పోలీస్ అధికారి ఒకరు కారణం కావచ్చు అని కుటుంబ సభ్యుల అనుమానం.

**అక్రమ సంబంధం పెట్టకున్నది ఎవరు...**

వితంతురాలు అయిన యువతి ఉషతో ఆక్రమ సంబంధం పెట్టుకున్నది ఎవరా అని ఆరా తీస్తే డోర్నకల్ లో పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న ఒక పోలీస్ అధికారి అని విశ్వాసనీయ సమాచారం. డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న ఓ.. 50 ఏళ్ల పైన ఉన్న పోలీస్ అధికారి వల్లే ఈ తంతు జరిగినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 25 ఏళ్ల యువతీని మాయ మాటలతో లొంగ దీసుకొని ఆ పోలీస్ అధికారి రోజు ఆక్రమ సంబంధం కొనసాగించాడు. ప్రతి రోజు పిల్లల వల్ల తన శునక ఆనందం పొందలేక పోతున్నందున, ఆ పిల్లలను వదిలించుకొనేందుకు సదరు పోలీస్ అధికారి పిల్లలను గుట్టుగా హత మార్చే పనిని తన ప్రియురాలు ఉషకు అప్పగించాడు. ఇందుకు అంగీకరించిన ఆమె పిల్లలు అక్కడ ఉన్న గడ్డి మందును నీళ్లు, టానిక్ అని నమ్మి తాగినట్లు నమ్మించే ప్రయత్నం చేసింది. విషం తాగిన అనంతరం బాధితులను ఖమ్మం చికిత్స కోసం తరలించడం జరిగింది. వైద్యులు పరిశీలించి కూల్ డ్రింక్ లో విషయం తాగినట్లు చెప్పడంతో అసలు విషయం నిందితురాలు ఉష బంధువుల ముందు బయట పెట్టింది.

**రాజకీయ ఆశ్రయంలో... పోలీస్ అన్న**

ఈ విషయం బయట పడకుండా ఆ పోలీస్ మండల అధికార పార్టీ నాయకుల అండ చేరినట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. సదరు పోలీస్ అధికారిని డోర్నకల్ పోలీస్ స్టేషన్ పైఅధికారులు జిల్లా పోలీస్ బాస్ కు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. ఒక అధికార పార్టీ నేత అండతో బంధువులతో పోలీస్ అధికారి రాయ బేరం నడుపుతున్నట్లు సమాచారం

## జిల్లాలో ఉన్న జర్నలిస్ట్ లందరికీ ప్రమాదభీమా సౌకర్యాన్ని దశలవారీగా కల్పిస్తాం




**-కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 13,మేజర్ న్యూస్ (సూర్య ):సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు మనవంతు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైన, పెద్దలపైన, ప్రతి ఒక్కరి పైనా ఉందని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. జర్నలిస్ట్ కుటుంబాలకు అండగా ఉండాలనే ఆలోచనతో, జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు, వారి కుటుంబసభ్యులందరికీ ప్రమాదభీమా కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.మొదటి విడతలో యాభైమందికి త్వరలోనే ఈ సౌకర్యం కల్పిస్తామని, అలా ప్రతిసారీ 50మంది చొప్పున జర్నలిస్ట్ లందరూ కవర్ అయ్యేలా చూస్తామన్నారు. భవిష్యత్తు లోనూ జర్నలిస్ట్ లకు ఏ..సహాయం కావాల్సి వచ్చినా నా శక్తిమేరకు ఓ..సోదరుడిలా జర్నలిస్ట్ లకు చేదోడు..వాదోడుగా చేయూతగా ఉంటానని డాక్టర్ వివేక్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ఇబ్బంది వచ్చినప్పుడల్లా మా.. అభ్యర్థన మేరకు పెద్దమనుషతో సహాయం చేస్తున్నారు, ఇలా కాకుండా కుటుంబానికి భరోసా నిచ్చెవిధంగా ఏదైనా మంచి ఆలోచన చేయండని వారంరోజుల క్రితం కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ ను కోరడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ జర్నలిస్ట్ లకు అండగా ఉండేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నారని,మన ఆలోచనకు, అభ్యర్థనకు కార్యరూపం ఇస్తూ స్పష్టమైన ప్రకటన చేసి తాను జర్నలిస్ట్ కుటుంబాల పక్షపాతినని చాటిచెప్పారని ఆనందం వ్యక్తం చేసారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా జర్నలిస్ట్ లకు తీపి కబురు చెప్పిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చర్లపల్లి లో భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు





నడి కూడ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్. సూర్య:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన ఈమె గొప్ప స్వాతంత్ర సమరయోధురాలని, కవయిత్రి అని, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో మొట్టమొదటి మహిళా గవర్నర్ గా పనిచేశారని,జాతి వేరనీ, దేశం వేరనీ, నువ్వు వేరనీ విడిగా ఉండకు, నీకు జరిగితే దేశానికి జరిగినట్టే, దేశం అనుభవించే బానిసతనం నీవూ అనుభవించవలసినదే,అంటూ దేశమంతా తిరిగి దేశభక్తిని నూరిపోసి వీరతిలకం దిద్దిన గొప్ప దేశభక్తురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా,బత్తుల రవీందర్, కంచ రాజు కుమార్ అంగన్వాడీ టీచర్ నందిపాటి సంధ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడికి పరామర్శ



ఇనుగుర్తి, ఫిబ్రవరి13, మేజర్ (న్యూస్):ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల మల్లయ్య గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గురువారం అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని నడపలేని రేవంత్ ప్రభుత్వం రాజీనామా చేయాలి

**రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగించాలి**

**ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెలు అస్తవ్యస్తం**

**ప్రెస్ క్లబ్ నాయకులుఊడుగుల ఐలేష్ యాదవ్**



దంతాలపల్లి:ఫిబ్రవరి13 (సూర్యన్యూస్) రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అతలాకుతలమవుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 14 నెలలవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకపోగా, దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని మాటల్లో చెప్పటమే కాకుండా అటువంటి పల్లెల్ని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం, రాజ్యాంగబద్ధంగా పల్లెల్లో సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి పల్లెల్ని అభివృద్ధి పదంపై పరుగు పెట్టించాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకుండా పల్లెలపై ప్రభుత్వ వైఖరి మానుకోవాలని, ఇప్పటివరకు సర్పంచ్ పదవీకాలం ముగిసి 13 నెలలైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో, ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా పాలన గాడి తప్పిందని, అమలు కాని హామీలు ఇచ్చి హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగలేమనే భయంతో ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తున్న అసమర్ధత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీనామా చేసి, రాష్ట్రంలో కూడా ప్రత్యేక అధికారి రాష్ట్రపతి పాలన కొనసాగించాలని,గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించినప్పుడు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగించడం పైన తప్పేమీ లేదని, రాష్ట్రాన్ని నడపలేని రేవంత్ పాలన మరో తుగ్లక్ పాలనలా ఉందని సామాజికవేత్త జర్నలిస్ట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ అన్నారు.అలాగే గ్రామాలలో సర్పంచ్ వ్యవస్థ లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు రాకుండా ఆగిపోవడంతో పల్లెలల్లో అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు.కులగననా సర్వే తప్పుల తడకగా రాష్ట్రంలో అత్యధికంగా 62 శాతం జనాభా ఉన్నటువంటి బీసీలను 50 శాతం గా తప్పుడు నివేదికలతో తప్పుడు సమాచారం చేయటంతో రాష్ట్రంలో ఉన్న బీసీలు ఆగ్రహానికి గురవడంతో మళ్లీ ఫిబ్రవరి 16 నుండి 28వ తేదీ వరకు కులగనన చేపడుతామని అసెంబ్లీ సాక్షిగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వం చేసినటువంటి సర్వే పైన ప్రభుత్వానికి నమ్మకం లేదని అటువంటి తప్పుడు నివేదికలు ఇస్తూ, మళ్లీ సర్వే చేయాలని చెప్పడం వారి తప్పులను వారే ఒప్పుకోవడం జరిగిందని, ఇటువంటి నిలకడ లేని కుల గణనా సర్వే, అమలు చేయలేని హామీలు, రాష్ట్రాన్ని నడపలేని అసమర్ధత, తుగ్లక్ పాలనని గుర్తు చేస్తున్నా రేవంత్ ప్రభుత్వం రాజీనామా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు...

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు,పెన్నుల పంపిణీ




దంతాలపల్లి ఫిబ్రవరి23 (సూర్య న్యూస్)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి లో దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కొమ్ము లోకేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి గారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేసిన లోకేష్ కుమార్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలుశ్రీదేవి ,స్టాఫ్ సెక్రటరీ సురేందర్ గుప్త ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "భరోసా" కోసం రైతులకు ఎప్పటికీ ఎదురు చూపులే...!

### కన్నెర్ర చేస్తున్న రైతన్నలు.. రైతన్నలపై సవతి ప్రేమ చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### టీ ఆర్ ఆర్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు



నడి కూడ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య:పంట పెట్టుబడి సహాయం కోసం తెలంగాణ ప్రభుత్వం అందించే "రైతు భరోసా" కోసం రైతన్నలకు ఎదురుచూపులు తప్పడం లేదనీ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా సక్రమంగా అందించిన దాఖలాలు కనబడడం లేదనీ చెప్పారు. రైతులకు నూతన సంవత్సరం కానుకగా" రైతు భరోసా" అందిస్తాం.. సంక్రాంతికి అన్నదాతలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లోకి జనవరి 26న జెండా వందనం రోజున..రైతుల ఖాతాలో అంటూ.. రైతు భరోసా డబ్బులు పడతాయంటూ ఊరించి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు.. రైతులు ఎంతో మురిసిపోయారని తెలిపారు. కానీ ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు పంట పెట్టుబడి సహాయం అందించడంలో సర్కారు పూర్తిగా విఫలమయిందని వెల్లడించారు.పంటల కోసం రైతులు ఎవరి వద్దకు వెళ్లి అప్పులు తెచ్చుకోకుండా.. ప్రభుత్వమే రైతులకు పెట్టుబడి సహాయం అందించి ఆదుకోవాలని పుట్టిన ఆలోచననే "రైతు బంధు" సహాయం.. గతంలో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో రైతు బంధు సహాయం రోహిణి కార్తి రాగానే, వానకాలం డబ్బులు డిసెంబర్ మొదటి వారంలో యాసింగి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసేవారనీ గుర్తుచేశారు. వారం, 15 రోజుల్లో ఆన్లైన్ పాసుబుక్కులు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు సహాయం అందించేవారనీ వివరించారు. ఇప్పుడు ఎప్పుడో అన్నదాతల ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసిన విషయం తెలియడం లేదన్నారు. ఆశతో రైతులు ప్రస్తుతం బ్యాంకు చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు. రైతు భరోసా అంటేనే ఆశ లేకుండా పోతుందదని, పంట పెట్టుబడి సహాయం కోసం మూలకు మొఖం పెట్టి చూడవలసిన పరిస్థితులు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ స్పష్టం చేశారు. పంట పెట్టుబడి సహాయాన్ని ఇప్పుడు ఇస్తే ఎకరానికి రూ.10000,సహాయం వస్తే పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.15000 పెంచి అందిస్తానని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. రైతు భరోసా డబ్బులు ఉంటే అన్నదాతలకు ప్రభుత్వంపై ఆశ లేకుండా పోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాట్లు వేసి రెండు నెలలు అయినా ప్రభుత్వం ఇంతవరకు పెట్టుబడి సహాయం అందలేదని, అందరికీ సాయం అందేలా ఎలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కిషన్ రావు కోరారు.

# ఘనంగా కంఠమహేశ్వర స్వామివిగ్రహ ప్రతిష్ట వేడుకలు





### గౌడ సంఘం అధ్యక్షులుపల్లె వెంకట్రాములు

నెల్లికుదురుఫిబ్రవరి 13 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలోఘనంగా కంఠమహేశ్వర స్వామినూతన ఆలయంలో కంఠ మహేశ్వర స్వామి విగ్రహన్ని గౌడ సంఘం పెద్దలు గౌడ పూజారులుయాకయ్య రమేష్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిబుధవారం ప్రతిష్టాపన చేసి,మొక్కులు చెల్లించారు.అనంతరంగౌడ సంఘం అధ్యక్షులు వెంకట రాములు మాట్లాడుతూగత మూడు రోజులుగా స్వామివారికథలు నాటకాలు గ్రామ దేవతల ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి,స్వామివారిని ప్రతిష్టాపన చేయడం జరిగిందని అన్నారు.స్వామివారికి శుక్రవారం జలబిందెలతో అభిషేకాలుశనివారం బోనాలు చెల్లించి కంఠమహేశ్వర స్వామిబిసురమాంబ దేవి కళ్యాణ మహెూత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని,ఆదివారం బలి ప్రదానంతో పూజలుపూర్తవుతాయని గౌడకులస్తులందరూ ఎంత భక్తిశ్రద్ధలతోస్వామివారి కళ్యాణమహెూత్సవంలోపూజలలోపాల్గొంటున్నారని,స్వామివారి కృప ప్రతి ఒక్కరిపైఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముంజాల వెంకట్రామ్ గౌడ్,సొసైటీ ఉపాధ్యక్షులు గడ్డం వేణు,బూరుగు యాకన్న,మోటపోతుల రవి,గడ్డం కిరణ్,యాలాద్రితదితరులు ఉన్నారు.

# వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి 4,23,104 ఆదాయం



### ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి

గూడూరు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి 4,24,104 రూపాయల ఆదాయం వచ్చిందని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు గురువారం రోజున ప్రొహిబిషన్ %ఊ% ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, శ్రీ బి కిరణ్ గారి ఆధ్వర్యంలో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా రూ3,63,800/- , దీనికిగాను %+టు% రూపంలో 59,304/- మొత్తంగా 4,23,104/- ప్రభుత్వానికి రాబడి రావడం జరిగిందని. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పెట్, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 80 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని. ఈ సందర్భంగా పత్రిక మిత్రులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, శ్రీ బి కిరణ్, ఎస్సై %వా% రాజేశ్వరి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని ఆయన అన్నారు.

# బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా వల్లభు వెంకటేశ్వర్లు

కేసముద్రం,ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,కేసముద్రం మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు వల్లభు వెంకటేశ్వర్లను భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.కేసముద్రం స్టేషన్ లో 1976 లో జన్మించిన వల్లభు వెంకటేశ్వర్లు 1985 లో స్వయం సేవక్ సంఘ్ లో సభ్యునిగా చేరారు. 1992-1993 వరకు వరంగల్ లోని ఏవీవీ జూనియర్ కాలేజ్ ఏబీవీపీ కార్యదర్శిగా,1994లో ఏబీవీపీ కేసముద్రం టౌన్ కార్యదర్శిగా,1995లో ఏబీవీపీ కేసముద్రం మండల కార్యదర్శిగా, 1996 నుండి 1998 వరకు ఏబీవీపీ మహబూబాబాద్ భాగ్ ప్రముఖ్ గా,2000 నుండి 2003 వరకు బిజేవైఎం కేసముద్రం మండల ప్రెసిడెంట్ గా, 2003 నుండి 2006 వరకు బీజేవైఎం వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా, 2006 నుండి 2009 వరకు బీజేవైఎం వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీగా, 2009 నుండి 2012 వరకు బీజేవైఎం రాష్ట్ర ఈసీ సభ్యునిగా, 2012 నుండి 2015 వరకు బీజేవైఎం స్టేట్ అడిషనల్ సెక్రటరీగా, 2015 నుండి 2017 వరకు బీజేవైఎం రాష్ట్ర సెక్రటరీగా, 2017 నుండి 2023 వరకు రెండుసార్లు భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2024 లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ వ్యవస్థ ప్రముఖ్ గా, 2024లో ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన



వెంకటేశ్వర్లు పార్టీ అభివృద్ధి కోసం తనదైన శైలిలో శ్రమించి,పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకుల మన్ననలు పొందడంతో పాటు అధిష్టానం మదిలో చెరగని ముద్ర వేసుకున్నారు. కాగా పార్టీలో సుదీర్ఘ కాలం పాటు వల్లభు వెంకటేశ్వర్లు చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనను భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ మరియు స్టడీ మెటీరియల్ ను అందజేసిన సామాజికవేత్త, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్



కాజీపేట ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం మడికొండ గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలతో పాటు పదవ తరగతి పరీక్ష రాసేందుకు కావలసిన అన్ని వస్తువులను ఒక కిట్ ల చేసి సుమారు 50 మంది కి పైగా విద్యార్థుల కు అందజేసిన మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సామాజికవేత్త జి జయరాజు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నా వంతు సహాయంగా నేను ఈరోజు కొంత సహాయాన్ని చేశాను. ఇదేవిధంగా ఆర్థికంగా ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ ఏదో రకమైనటువంటి విద్యార్థుల చదువులకు విద్యార్థులకు ఉపయోగపడే విధమైనటువంటి సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల సమైక్య ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన సదస్సు





తరిగొప్పుల ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రంలో జీవనజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో మహిళలకు ఆరోగ్యం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి డిఆర్డిఓ వసంత హాజరై వారు మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యం పట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని వారు తెలిపారు శుభ్రమైన ఆహారం మంచినీటిని పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛత మంచి విటమిన్లతో కూడిన ఆహారాన్ని తినాలని సూచించారు దీనివలన ఎలాంటి జబ్బులు దరిచేరవని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎంపీ ఓ మాలతి ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ ఏఎన్ఎం వసంత గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి జీవనజ్యోతి మండల సమైక్య ఏపిఎం విజయ సీసీలు రాములు యాదగిరి సిద్దులు మండల అధ్యక్షురాలు రాణి జ్యోతి మరియు వివో లు బాలయ్య రవి బాలు రేణుక బాబు నాగరాణి వివో ఓ బి లు మహిళలు పాల్గొన్నారు .

# బిసిలు ఏకమై కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతాం





### కులగణన ఒక తప్పుల తడక
### సర్వే చిత్తు కాగితంతో సమానం
### బలహీన వర్గాల గొంతు కోసిన కాంగ్రెస్ పార్టీ
### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి13 మేజర్ న్యూస్ (సూర్య)బిసిలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ని బిసిలందరం ఏకమై బొంద పెంచుతామని వరంగల్ తూర్పు మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.గురువారంబిసి లపై కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి,బూటకపు రీ సర్వే పై బిఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం వరంగల్ తూర్పు లో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బీసీ కులాల వేదిక కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసలపైన క్లుప్తామైన వివరణ ఇవ్వడానికి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కులగనన సర్వేలో బీసీల జనాభాను దాదాపు ఐదున్నర శాతం తక్కువగా చూపించి బలహీన వర్గాల గొంతు కొయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.కులగణన సర్వే లో బిసి లను దాదాపు 22 లక్షల మంది ని తక్కువ చూపడం వెనుక రెడ్డి పాలన లో బాగం అన్నారు.మీ పార్టీ కి చెందిన వ్యక్తి తీన్మార్ మల్లన్న,బిసి ప్రజలు సర్వే ఒకే తప్పులు తడక గా బిసి ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తామనే హామీని తుంగలో తొక్కింది అని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ వాళ్లే తూట్లు పొడిచిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బిసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి ఎన్నికల్లో ప్రతి వర్గానికి కేసీఆర్ సమన్యాయం చేశారన్నారు.వరంగల్ తూర్పు లో ఉన్నా ప్రతి బిసి ఒడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గడప గడప కు తెలిసేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి,మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, తూర్పు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన విద్యుత్ సిబ్బంది



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి13,మేజర్ న్యూస్(సూర్య): 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిఎండి ఎన్పిడిసిఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి, జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉగ్యోగులకు సంయుక్తంగా అందించిన ఉత్తమ అవార్డు గ్రహీతలు స్టేషన్ ఘనపూర్ టౌన్ ఏఈ పగిడిముంతల శంకర్, సబ్ ఇంజనీర్ బొల్లు హరిత, లైన్మెన్ వాసం శ్రీధర్ లను స్టేషన్ ఘనపూర్ ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి సమక్షంలో టౌన్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారు అందుకున్న ప్రశంస పత్రాలను ఆల్బమ్ రూపకంగా బహూకరించడం జరిగింది. ఈసందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ మన డివిజన్ రథసారథి డిఈ వై.రాంబాబుతోపాటు ఏఈలు,సబ్ ఇంజనీర్లు,సిబ్బందికి అధిక సంఖ్యలో అవార్డులు రావడంతో అందరి చూపు మనవైపే ఉంటుందని సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. విధి నిర్వహణలోఅంకిత భావంతో పని చేసే వారికి గుర్తింపు తప్పక వస్తుందని తెలిపారు.ఉత్తమ అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ఓ.యాదగిరి,లైన్మెన్లు ఎ.సదన్, డి.సురేందర్ రెడ్డి,ఎం.డి అన్వర్ పాషా,పి.సందీప్ మహిళా సిబ్బంది స్నేహలత,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వార్లను దర్శించుకున్న కొయ్యూరు ఎస్ఐ నరేష్



మల్హర్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య :మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఉన్న నిర్వహించిన పూజా కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పాల్గొని భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిర్వహించుకోవాలని స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ చైర్మన్ జంగిడి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు తోటరాజయ్య డైరెక్టర్లు అక్కినవేని సుమన్, తోట రమేష్, ఇండ్ల సారయ్య,చేనవెని పీరయ్య తో పాటు కుల పెద్దలు అక్కినవెని నాగయ్య , ఇండ్ల మహేందర్, అక్కినవేని శ్రీనివాస్ ఇండ్ల శివ సారయ్య, పాల్గొన్నారు

# పరీక్షల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా

## మరింత పెరిగిన ఆశావహుల ఖర్చు

ధర్మసాగర్ ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్)టీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తాదనుకున్న సమయంలో పరీక్షల పేరుతో మరోమారు ఎన్నికల వాయిదా వేశారు. దీంతో ఆశావహుల ఖర్చు మరికొంత పెరగనుంది. ధర్మసాగర్ మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతిలయిన ఆయా గ్రామాల్లో ప్రచారానికి సమయం పెరిగినప్పటికీ ఖర్చు మాత్రం పెరగడం ఆశా వహులకు ఇబ్బందికరంగా మారింది. గత రెండు మూడు సంవత్సరాల నుండి బరిలో ఉందామనుకుంటున్న నేతలు చావులకు, పెళ్లిళ్లకు, ఇతర అవసరాలకు ఆయా పార్టీలోని కార్యకర్తలతో మమేకమై ఉంటున్నారు. నేడు మరో మారు ప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేయడంతో గ్రామ పంచాయతీలో పనులు ప్రభుత్వాధికారులే చేయవలసి వస్తుంది. ధర్మసాగర్ మండలం నారాయణగిరి, పెద్ద పెండ్యాల తదితర గ్రామాలకు చెందిన ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయి పోటీలో మీరా మేమా అంటూ సవాలు వేసుకుంటున్నారు. ఇప్పటికే ఆశావహులంతా ఖర్చులు చూసుకుంటూ తమ విజయానికి ఎలా కృషి చేయాలని కుటుంబ సభ్యులతో పాటు తాము నమ్ముకున్న యువతపై ఆధారపడుతున్నారు. వివిధ గ్రామాల్లో పార్టీలకతీతంగా కొంతమంది చరిస్మపై గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న గా మరికొంతమంది పార్టీ టికెట్ల కోసం పార్టీ ఎప్పుడు ప్రకటిస్తుందని ఎదురుచూస్తున్నారు. సంస్థాగత ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఇటీవల మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని తీసుకున్నారు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ కచ్చితంగా విడుదలవుతుందని ఆశావాహులు అనుకున్నారు. అనుకోకుండా ప్రభుత్వం పరీక్షల పేరుతో మరొకసారి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడంతో ఆశావాహులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పార్టీ ఏదైనా జేబులో డబ్బులు లేనిదే ఓట్లు పడవన్న నానుడి ఖచ్చితంగా వినబడుతుంది. గతంలో ఖర్చు తక్కువగా ఉండేదని నేడు మేజర్ గ్రామపంచాయతీలో 10 నుండి 50 లక్షల మేరకు ఖర్చుపెడితే తప్ప సర్పంచ్ సీటు తక్కదన్న అపోహలతో ఆశవహులు ఉన్నారు. మండలంలో మారుతున్న రాజకీయ స్థితిగతులపై నేతలకు ఆర్థికంగా ఇబ్బందిగా మారిందని అనుకుంటున్నారు. ఒకవేళ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తే సర్పంచ్ గా మరి నేను నెగ్గగలనా అన్న సందేహాలు సైతం పార్టీపై పూర్తిగా ఆధారపడి ఉన్న నాయకులు వ్యక్తం చేస్తున్నారు. టికెట్ నాదే గెలుపు నాదే అనుకునే నాయకులు మాత్రం గ్రామాల్లో మొదటి రోజు పని ఎలా చేస్తున్నారు నేటికీ అలాగే వారు వారి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. నిండా మునిగినాక చలి వేయదన్న చందంగా నాయకులు వారి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. యువకులకు మార్గ నిర్దేశినాలు చేస్తూ గ్రామాల్లో మన పార్టీ అభ్యర్థి ఎవరైనా గెలిపించుకోవాలన్న సదుద్దేశంతో కొంతమంది ఉండగా మరికొంతమంది మాత్రం మేము గెలవకపోయినా ఓడించే ఓట్లు మావద్ద ఉన్నాయని అంటున్నారు. ఆది నాయకత్వం కలిసి ఉంటే గ్రూపులు లేని పక్షంలో విజయం ఏకపక్షంగా ఉంటుందని లేకపోతే కొంత కష్టంగా మారుతుందని ఆశావాహులు అనుకుంటున్నారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలపై అనేకమంది గురి పెట్టుకుని ఉండగా ప్రభుత్వం వాయిదా వేయడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ ల పదవి కాలం ముగిసి అనేక నెలలకు కావస్తున్న ప్రభుత్వం ఎన్నికల నిర్వహించకపోవడం బాధాకరంగా ఉందని ఆశావాహులు అంటున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వారి పరిపాలనపై ప్రతిపక్ష నేతలు ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే గుర్రుగా ఉండి ప్రజలకు వారి పరిపాలన విఫలమైందన్న సంకేతాలను పంపిస్తున్నారు. నేటి తరంలో పరిస్థితులను అర్థం చేసుకొని తమ తమ పార్టీలను గెలిపించుకోవాల్సిన కార్యకర్తలు ఎవరిదారి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవంటూనే టికెట్లపై ఏక నాయకత్వం వైపు చూడకుండా ఎవరి వద్దకు వెళ్తే నాకు టికెట్ వస్తుంది అన్న సందేహాలు ఆశావాహకులు పెట్టుకొని ఇప్పటికే నాయకుల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారు. ధర్మసాగర్ మండలంలోని కొన్ని గ్రామాల్లో మాత్రం కొంతమంది ఆశవాహకులు ఆల్రెడీ టికెట్లు పంపిణీ అయిపోయినట్లుగా వ్యవహరిస్తూ ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కడియం శ్రీహరి మాత్రమే కాదని కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని కడియం శ్రీహరి లాంటి వాళ్ళు ఎంతోమంది వస్తు పోతూ ఉంటారని పాత నాయకత్వం బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పాత నాయకత్వానికి కొత్త నాయకత్వానికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న విధంగా పరిస్థితులు ఉండగా కాంగ్రెస్ వారు ఎలా గెలుస్తారని బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు సవాలు విసురుతున్నారు. బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీలె పోటీలో ఉంటాయని అనుకుంటుండగా బిజెపి వామపక్ష పార్టీలు సైతం ఈ దఫా ధర్మసాగర్ గ్రామపంచాయతీలో వారి వారి పార్టీ జెండాలను ఎగురవేసి సర్పంచ్ పీఠం కైవసం చేసుకోవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. ఏది ఏమైనా చివరకు ఓటర్ తీర్పే శిరోధార్యంగా ఉంటుందన్న విషయాన్ని ఆశావహులు గ్రహిస్తే కనీసం ఖర్చులైనా తగ్గించుకోవచ్చు అన్న భావం సామాన్య వోటర్లలో నెలకొంది.

# కురుమ సంఘం మండల యూత్ అధ్యక్షుడి ఎన్నిక



తరిగొప్పుల ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రంలో గురువారం రోజున తరిగొప్పుల మండల కురుమ సంఘం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగాం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, ఉమ్మడి నర్మెట్ట మండల కురుమ సంఘం ఇన్చార్జి సాయిల రాజు ఆధ్వర్యంలో మండల యూత్ అధ్యక్షుడు కమిటీని నిర్వహించారు మండల కురుమ సంఘం యూత్ అధ్యక్షులుగా చెవిటి పరుశరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా ఇరుమల్ల కుమార్ మ్యకాల సతీష్ ప్రధాన కార్యదర్శిగా ఇరుమళ్ళ సందీప్ కోశాధికారిగా చెవిటి రమేష్ ప్రచార కార్యదర్శిగా ఆలేటి కుమార్ సంయుక్త కార్యదర్శిగా పొన్న క్రాంతి ముత్త శ్రీధర్ కార్యవర్గ సభ్యులుగా చెవిటి బాపు రాజు మ్యకల కుమార్ గుంటి రాజు ఇరుమళ్ళ వీరయ్య ముత్త సంబరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్లులు ఇరుమళ్ళ రాజయ్య బెల్లం రాజు చెవిటి బాలనర్స్ చెట్టే సది బాలరాజు శ్రీకాంత్ అరవింద్ గట్టయ్య శ్రీధర్ కుమార్ స్వామి రమేష్ సతీష్ సంపత్ పరశు రాములు రాజు, సాంబరాజు వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు .

## ప్రార్థన చర్చిని, రోడ్డులను పరిశీలించిన తహసిల్దార్ ఇక్బాల్



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల బాలాజీ నగర్ లో గత 10 సంవత్సరాల నుండి బైబిల్ పెంత కోస్టల్ చర్చ్ ఆరాధన జరిగే స్థలానికి చుట్టుపక్కల కాలని నివాసులు వద్దని అనడంతో ఇట్టి విషయం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు దృష్టికి స్థానిక బాలాజీ నగర్ పాస్టర్ సంఘ పెద్దలు తీసుకుపోగా శాసనసభ్యులు వరంగల్ తహసిల్దార్ ఎండి ఇక్బాల్ కు ఫోన్ చేసి ఇరు వర్గాలకు న్యాయం చేసే విధంగా చూడాలని అన్నారు అనంతరం కాలనీలో ఉన్న రోడ్డు పరిస్థితిని పరిశీలించి ఇట్టి విషయాన్ని మున్సిపల్ అధికారులకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల సీఐ రాఘవేందర్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య.డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుప మహేష్. ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్ బాలాజీ నగర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్ ఇనుముల బాబురావు. మామునూరి రవీందర్. సురేష్. ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

## ఆరోగ్యం, పౌష్టికాహారం పై మహిళలకు శిక్షణ

## అడిషనల్ డిఆర్డిఓ సుధీర్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13(మేజర్ న్యూస్ సూర్య):మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అడిషనల్ డిఆర్డిఓ సుధీర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు ఆరోగ్యం, పౌష్టికాహారం పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ మహిళలు, యువతులు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఏ చిన్న అనారోగ్య సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించాలని సూచించారు. రక్తహీనత, పిల్లల పోషణ, తల్లిపాల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత తదితర విషయాలపై మహిళలకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లు దేవానంద్, రాజు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు నాగమణి, సదానందం, సతీష్ అంగన్వాడి సూపర్వైజర్ సుశీల, హెల్త్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళపల్లిలో షార్ట్ ఫిలిం షూటింగ్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లిలో ప్రముఖ సినీ నటుడు కనకం వెంకట్, నటీనటుల బృందం గురువారం లఘు చిత్రం షూటింగ్ ను రూపొందించారు. గ్రామీణ కథా నేపథ్యంలో ఈ లఘు చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు నటుడు కనకం వెంకట్ తెలిపారు. ఎల్లిపాయ కారం యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో ఈ లఘు చిత్రం చిత్రీకరణ జరుగుతుందని, చిత్రంలో ప్రధాన పాత్ర పోషించడంతోపాటు, దీనికి దర్శకత్వం వహిస్తున్నట్లు వెంకట్ తెలిపారు. మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కనకం వెంకట్ స్కైలాబ్, పిట్టకథలు, పొట్టేలు తదితర సినిమాల్లో నటుడుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. గ్రామంలో జరిగే షూటింగ్ ను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. ఇందులో నటీనటులు టీనా, రవికుమార్, వేల్పుల శ్రీనివాస్, మానస, మారుతి ఉన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

### - ఏ ఎం సి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టునాయక్



దంతాలపల్లి ఫిబ్రవరి13 (సూర్య న్యూస్) ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్రునాయక్ సహకారంతో దంతాలపల్లి మండలంలోని వేములపల్లి గ్రామం పంతులు తండాకి చెందిన బానోత్ లక్ష్మికి ముప్పైతొమ్మిది వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన ఏ ఎం సి వైస్ చైర్మన్ దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ఏ ఎం సి వైస్ చైర్మన్ భట్టు నాయక్ ఆమెకు అందజేశారు ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండగాని సైదులు, దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు నెమ్మది యాకన్న, సందు లింగయ్య,బానోత్ హెమ్లా నాయక్,బర్పాటి రామానర్సు,గుమ్మడవెల్లి సతీష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణపై శిక్షణా కార్యక్రమం






హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య:
గర్భిణీ స్త్రీలలో ప్రమాదకర లక్షణాలను ముందుగా గుర్తించి తగిన ఫాలోఅప్ సేవలు అందించడం ద్వారా మాతా-శిశు మరణాలను తగ్గించవచ్చని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా ఎ అప్పయ్య సూచించారు.జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్తంగా 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలకు (ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణపై విపులంగా వివరిస్తూ, అధిక రక్తపోటు, మధుమేహం, క్షయవ్యాధి, రక్తహీనత, అధిక బరువు, మానసిక ఆరోగ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గర్భిణీగా గుర్తించినప్పటి నుంచి ప్రసవం అయ్యే వరకు ప్రతిరోజూ ఫాలోఅప్ చేస్తూ, అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని వివరించారు. ప్రమాదకర సూచనలు కనిపించినప్పుడు, తగిన చికిత్స అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని డా సంతోషిని, డా సౌజన్య (ఆర్మన్ సంస్థ ప్రతినిధులు) నిర్వహించగా, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, జిల్లా మేనేజర్ లక్ష్మణ్,ఎస్ఓ ప్రసన్న కుమార్, హెచ్.ఈ.ఓ రాజేశ్వర్ రెడ్డి, ఎన్.హెచ్.ఎం నుండి డిడిఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# -పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోండి.






### -విధులకు హాజరు కానీ పంచాయతీ కార్యదర్శి మాకొద్దు
### -ఉన్నతధికారులకు అందుబాటులోలేని వైనం
### -నా ఇష్టం వచ్చినప్పుడు వస్తా.మీరెవరు అడిగేది
### -ముడుపు చెల్లిస్తేనే పని.లేదంటే అంతే సంగతి
### -గుండ్రాతి మడుగు (వి )గ్రామస్థులు

కురవి పిబ్రవరి 13,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాము గత కొన్ని వారాలుగా విధులకు హాజరు కావడం లేదు. గ్రామం లో దీనితో ఆగ్రహించిన స్థానిక ప్రజలు పనిచేయని పంచాయతీ కార్యదర్శి మాకొద్దంటూ తక్షణమే తొలగించాలని కోరుతున్నారు.గ్రామం లో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలనో తెలియట్లేదని అన్నారు.విచారణ కు వచ్చిన ఉన్నతాధికారులకు అందుబాటులో లేడని వారన్నారు.స్థానికులు సార్ మీరెప్పుడొస్తారు అని అడిగితే నా ఇష్టం వున్నప్పుడు వస్తా మీరెవరు అడగటానికని బాధ్యతారహితం గా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-ముడుపు చెల్లిస్తేనే పని. కాదంటే పని చేయడం లేదు.**
**మాచర్ల హరీష్. పెద్దోజు బద్రి.**

ప్రజలకు ఏ రకమైన అనుమతులు ఇవ్వాలన్న చెయ్యి తడిపితే తప్ప పని అవ్వడం లేదని గుండ్రాతి మడుగు గ్రామస్తుడు మాచర్ల హరీష్ ,పెద్దోజు భద్రిఅన్నారు.ఇంటి పన్ను, రశీదు బుక్కులు అసలు, నకిలీ రెండు రకాలుగా వినియోగిస్తూపన్నులరూపంలోవసులయ్యే ప్రజాదనాన్ని తన జేబు నింపుకునున్నాడని వాపోయారు. వారి అవకాశాన్ని ఆసరా చేసుకుని సొమ్ము లూటీ చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పని తీరుపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉన్నతాదికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు.

**మాదృష్టికి వచ్చింది. విచారణ చేస్తున్నాము.**
**డి ఎల్ పి ఓ సులోచన.**

గుండ్రాతి మడుగు పంచాయతీ కార్యదర్శి విధులకు గైర్హాజరు కావడం పై వివరణ కోరగా కురవి ఎం పి ఓ సమాచారం మిచ్చారని విచారణ చేస్తున్నామని తెలిపారు.

# ఐక్యత పాటిస్తు పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలి



### పబ్లిసిటీతో పనిలేదు అభివృద్ధి జరగడమే ముఖ్యం
### ఎన్నికల నాటికి నియోజకవర్గంలో
### ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తా
### 49వ డివిజన్ మొత్తం కలియ తిరుగుతూ సమస్యలు
### పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య:ప్రజా క్షేత్రంలో ప్రజలచేత ఎన్నికైన నాకు పబ్లిసిటీతో పనిలేదని, ప్రజల అవసరాలు, అభివృద్ధి ముఖ్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున నియోజకవర్గ పరోధిలోని 49వ డివిజన్ లో రెవెన్యూ కాలనీ, లోటస్ కాలనీ, ప్రకాశ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. అన్ని కాలనీలలో నడుస్తూ నేరుగా ప్రజలతో మాట్లాడారు.డివిజన్ లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమాని, అత్యవసరంగా కాలనీలలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణాల వీలైనంత త్వరగాతిన పనులను ప్రారంభిస్తారని తెలిపారు.స్థానికంగా ఉన్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ప్రకాష్ రెడ్డి పేట లో స్థానిక మహిళలు విద్యుత్తు స్థంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తిసుకువెళ్ళమని స్థానిక నాయకులకు సూచించారు.ఇందిరమ్మ కాలానిలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని వాపోయారు. ఎమ్మెల్యే వేంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలు వేసీ తీసుకురావాలని నేతలకు తెలిపారు.అనంతరం స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలసి సమావేశామయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ కార్యకర్తల బాగోగులు దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూసుకోవాలని కోరారు.ప్రతిపక్ష పార్టీ నేతలు డివిజన్ లలో ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు.డివిజన్ లలో నాయకులు ఐక్యతతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ నాయకులు రఘుపల్ రెడ్డి, రాజు, కరణ్, ఎండి సమద్, సతీష్త,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలన స్వర్ణ యుగం

**కేసీఆర్ పాలన స్వర్ణ యుగం**

**కేసీఆర్ మౌనం... చంద్రబాబు, వైయస్సార్ కు తెలుసు.**

**తెలంగాణ కోసం పరితపించే నాయకుడు కేసీఆర్**

**శాసనమండలి పక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**

**అందరికీ అండగా...గులాబీ జెండా**

**హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుతాం**

**బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**







హనుమకొండ ప్రతినిధి ,ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ సూర్య,కెసిఆర్ పాలన స్వర్ణ యుగమని శాసన మండలి పక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నాయకుల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు.సంవత్సర కాలంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. బీసీల కోసం నిబద్ధతతో ఆలోచనలు చేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమని, బీసీల అభ్యున్నతి, రాజకీయ ప్రాతినిధ్యం గురించి కేసీఆర్ హయాంలో నేను, వినయ్ , బీఆర్ఎస్ బృందం తమిళనాడులో జరుగుతున్న బీసీ రిజర్వేషన్లను అధ్యయనం చేసినట్టు తెలిపారు. అమలు కాని అనేక హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పాలించడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని, దాన్ని గమనించిన కేసీఆర్ తన మౌనం వీడి త్వరలోనే ప్రజల్లోకి వస్తున్నారని తెలిపారు. కేసీఆర్ మౌనం మాజీ ముఖ్యమంత్రులు వైయస్సార్, చంద్రబాబుకు తెలుసు అని అన్నారు. బీసీలకు కుల గణన, 42 శాతం రిజర్వేషన్ పై చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, నెరవేర్చలేదని పేర్కొన్నారు. కుల గణన విషయంలో కాంగ్రెస్ అనేక తప్పులు చేసిందని, బీసీలకు ద్రోహం చేస్తే సహించబోమన్నారు.

బీసీల రిజర్వేషన్లు ఇతర అంశాల అధ్యయనం కోసం తమిళనాడు పర్యటనకు వెళ్లడం జరిగిందని, స్టాలిన్ ప్రభుత్వం ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంతో తమకు సహకరించలేదు. అయినా అక్కడే రెండు రోజులు ఉండి పెరియార్ రామస్వామి ఆఫీసులో సమాచారం సేకరించడం జరిగిందన్నారు. అక్కడి ప్రభుత్వ%శీ% స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో 62 శాతం బీసీలకు కేటాయిస్తుందని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే కులగణన, బీసీ గణన చేశారని,75- 80 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ శ్రేణి ప్రజలు గానే చూసిందని, ఓటర్ల లిస్టులో 3 కోట్ల 35 లక్షల ఓటర్లు ఉంటే యూత్ కు సంబంధించిన వారు కోటికి పైగ ఉంటారు . లెక్కలు తప్పుగా చూపడం వలన బీసీ లకు కేంద్రం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలలో కోత విధిస్తుందని,కేంద్రం నుండి వచ్చే నిధులలో అన్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరని, కార్మిక, కర్షక, మహిళలు, విద్యార్థులు ఎవరూ కూడా సంతృప్తిగా లేరని పేర్కొన్నారు. ఒక్క సంవత్సర కాలంలో ఇంతగా దిగజారిన ప్రభుత్వం మన దేశంలోనే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు,నిధులు ఎక్కడినుండి వస్తాయో అనే అనుమానాలు నుంచి ఏడాది కాలంలోనే ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే దిశగా అన్ని సమస్యలు పరిష్కరించారు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా వెలుగొంది%శీ%ది . పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయ దౌర్జన్యాలు పెరిగాయని, బీఆర్ఎస్ పార్టీ వినయ్ భాస్కర్ చేసే ప్రతి కార్యక్రమానికి అగ్ర నాయకత్వం అండగా ఉంటుందన్నారు.శాసనసభలో, శాసనమండలిలో తాము మాట్లాడే మాటలకే ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి మంత్రులు తడబడుతున్నారని తెలిపారు.మా ధ్యాస తెలంగాణను అన్ని రంగాల్లో ముందు ఉంచడం కోసమేనని, కేసీఆర్ ఏదైనా ఒక పని నిర్ణయం తీసుకుంటే దాని ఫలితాలు ప్రజలకు అందేలా ఉంటాయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇక్కడ కమిషన్లు తీసుకొని ఢిల్లీకి సంచులు మోసుకు పోతున్నారని తెలిపారు. కడియం శ్రీహరి నీకు డిప్యూటీ సీఎం పదవి ఇక్కడున్నటువంటి ప్రజల వల్లనే వచ్చిందని, కానీ ఏ పార్టీ పచ్చగా ఉంటే ఆ పార్టీలోకి నీవు,రేవంత్ రెడ్డి వెళ్లి అక్కడ చేరుతారని తెలిపారు. ఉద్యమస్ఫూర్తితో కాంగ్రెస్ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు.దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ లగచర్ల రైతుల భూములు చౌకగా గుంజుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాడింది, విజయం సాధించింది అన్నారు.బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ దాన్ని అమలు చేయకుండా చట్టబద్ధత లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటాల వల్లనే ప్రస్తుత ప్రభుత్వం రీ సర్వే నిర్వహించడానికి పూనుకుందన్నారు.కవులకు, కళాకారులకు అందుబాటులో ఉండేలా కేసీఆర్ ఆశీస్సులతో, రామన్న సహకారంతో దాదాపు 90 కోట్ల బడ్జెట్తో కాళోజీ కళాక్షేత్రము నిర్మిస్తే, ఇప్పుడు వారు ఏదైనా కార్యక్రమం చేయాలంటే ఒక లక్ష 50 వేలు తీసుకుంటున్నారని, ఇది కవులకు, కళాకారులకు ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గట్టిగా గుణపాఠం వచ్చేలా బుద్ధి చెప్తామన్నారు. గులాబీ జెండా అందరికీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్,కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి,మేకల బాబురావు,కేశవ బోయిన అరుణా శ్రవణ్ కుమార్,వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నయీమొద్దీన్, సుంచు కృష్ణ,షఫీ,రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.